మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

బుధవారం, అక్టోబర్ 11, 2023 పేజీలు :

# నయింనగర్‌లో సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను
## ప్రారంభించిన సినీ హీరోయిన్ రాశిఖన్నా



**హన్మకొండ, అక్టోబం 11, మనం న్యూస్ :** హన్మకొండలో హీరోయిన్ రాశి కన్నా సందడి బుధవారం సందడి చేశారు. ఈ సందర్భంగా నయీంనగర్లో నూతనంగా నిర్మించిన ఓ సీఎంఆర్ షాపింగ్ మాల్ ను ఆమె ప్రారంభించారు. ఆమెతో పాటు మిమిక్రి ఆర్టిస్ట్ శివారెడ్డి కూడా ఉన్నారు. రాశిఖన్నా అభిమానులు కేరింతలతో సందడి చేశారు. లవ్‌యూఅల్ అని అందరిని పలకరించింది, వరంగల్ షూటింగ్స్ కోసం చాలా సార్లు వచ్చానని, ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉందని , మీడియా వారితో సెల్ఫీ తో ఫొటో తీసుకున్నారు.

# ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉన్నప్పుడే
## ఎన్నికలు సజావుగా నిర్వహించగలం




**హన్మకొండ, అక్టోబర్ 11, మనం న్యూస్ :** బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనీలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. మాస్టర్ ట్రైనీలు ఎన్నికల నిర్వహణపై పూర్తిగా అవగాహన చేసుకున్నప్పుడే పోలింగ్ అధికారులకు ఎటువంటి సందేహాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో శిక్షణను ఇవ్వగలరని తెలిపారు. గత ఎన్నికల్లో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ సిబ్బంది, పోలింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఇతరులకు ప్రవేశం ఉండబోదని స్పష్టం చేశారు. పోలింగ్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ గురించి అన్నీ తెలిసినట్లుగానే ఉన్నప్పటికీ చిన్నచిన్న పొరపాట్లు జరిగేందుకు అవకాశం ఉన్నందున వాటికి తావులేకుండా ఉండేందుకే ఈ శిక్షణ తరగతులని కలెక్టర్ వివరించారు. ఈ శిక్షణ వల్ల ఎన్నికల ప్రక్రియపై సందేహాలను నివత్తి చేసుకొని ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిఆర్ఓ గణేష్, ట్రయిని కలెక్టర్ శ్రద్ధ శుక్ల, రెండు నియోజకవర్గల సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తన
## నియమావళి పకడ్బందీగా అమలు



**-వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి, జిడబ్లుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**
**-వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 230 పోలింగ్ కేంద్రాలలో వసతులు ఎన్నికల తనిఖీ బృందాల ద్వారా కట్టుదిట్టమైన పర్యవేక్షణ.**
**-ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తూ.చ. తప్పకుండా పాటించాలి.**

**జిడబ్లుఎంసీ, అక్టోబర్ 11, మనం న్యూస్ :** భారత ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి, జిడబ్లుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. బుధవారం జిడబ్లుఎంసి కౌన్సిల్ హాల్ లో వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి, జిడబ్లుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ **-మిగతా 2లో**



**పెళ్లి కుమారుడు పల్లా కి జనగామ బాధ్యతలు అప్పగింతలు**

**మంత్రుల సమక్షంలో పల్లాకు బాధ్యతలు అప్పగించిన ముత్తిరెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్ వేసేందుకే భయపడేలా చేయాలి**

**ఎంట్రీ లోనే దద్దరిల్లిన సన్నాహాక సమావేశం**

**కేసీఆర్ సభకు లక్షమంది జనాన్ని తరలించాలి**

**కేసీఆర్ కు జనగామ అంటే ప్రేమ**

**2001 లోనే ప్రతి మండలంలో గులాబీ జెండా ఎగిరిన గడ్డ**

**గులాబీ జెండా అడ్డ జనగామ గడ్డ**

**జనగామలో గెలిచింది పక్కా గులాబీ జెండా**





జనగామ, అక్టోబర్ 11, మనం ప్రతినిధి : జనగామ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు విషయంలో ఎలాంటి డౌట్ లేదని కానీ భారీ మెజార్టీ కోసం కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కష్టపడి పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. పెళ్లి కుమారుడు పల్లా రాజేశ్వర్ రెడ్డికి జనగామ శాసనసభ అభ్యర్థిగా దాంతోపాటు అభివృద్ధి బాధ్యతలు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి **-మిగతా 2లో**

# నామినేషన్ వేయాలంటేనే...
# భయపడేలా చేయాలి



# కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్ వేయలంటేనే భయపడేలా చేయాలి







**మొదటి పేజీ తరువాయి....** బాధ్యతలు అప్పజెప్పారు. కేసీఆర్ సూచనల మేరకు హరీష్ రావు ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన జనగామ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రులు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా జనగామ నియోజకవర్గ టిఆర్ఎస్ బాధ్యతలు తీసుకుని రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా ఎన్నికై గులాబీ అధినేత చంద్రశేఖర రావు నిర్ణయం మేరకు జనగామ శాసనసభ అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్ రెడ్డిని నియమించడంతో ముత్తిరెడ్డి పల్లా రాజేశ్వర్ రెడ్డికి క్రమశిక్షణతో బాధ్యత అప్పగించాడని ఇది టిఆర్ఎస్ లో ఉన్న క్రమశిక్షణ అని అన్నారు. జనగామను అభివృద్ధి చేసుకునేందుకు కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకునే అభ్యర్థి జనగామ కు వచ్చాడని అందరికీ అందుబాటులో ఉండే టీఆర్ఎస్ నాయకుడని టిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి భేదాత్యాలు లేవని అభివృద్ధి ఒక్కటే బిఆర్ఎస్ లక్ష్యమని హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రధాత కేసిఆర్ ఓట్ల కోసం ఆలోచించడం కాదు ప్రజా అభివృద్ధి కోసం పాల్పడే వ్యక్తిని అన్నారు. 2009 లో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలోని అంశాలను తుంగలో తొక్కి తెలంగాణ ప్రాంతాన్ని నాశనం చేశారని అదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 10 సంవత్సరాలలో 60 సంవత్సరాలలో చేయని అభివృద్ధి టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని కొనియాడారు. ఒక్కసారి కాంగ్రెస్కు అవకాశం ఇవ్వడం కాదు 11 సార్లు ఇచ్చాం ఏం చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ కు మాత్రం అవకాశం తెలంగాణ ప్రాంతాన్ని పాతాళానికి తొక్కడమే వారి లక్ష్యం అని అన్నారు. ఇందుకోసం తెలంగాణలో ఆత్రిక్ సాధించేందుకు ప్రతీ కార్యకర్త కంకణ బద్ధుడై పనిచేయాలని సూచించారు. ఈనెల 16 న జనగామలో నిర్వహించే కేసీఆర్ సభకు లక్ష మందిని తరలించాలని అది చూసి కాంగ్రెస్ వారు నామినేషన్ వేసేందుకే భయపడాలని అన్నారు. ఢిల్లీ ని కదిలించి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం ఉమ్మడి రాష్ట్రంలో గులాబీ జెండా కప్పుకున్న ఎమ్మెల్యే లు మాత్రమే రాజీనామా చేశారు తప్ప ఏ ఇతర పార్టీలో ఎమ్మెల్యేలు చేయలేదని అన్నారు. 2010 లో తెలంగాణల ఉద్యమ సమయంలో పల్లా పరిచయం అయ్యాడని అన్నారు. అభివృద్ధిలో మెజారిటీలో జనగామతోనే పోటీ అని చిరు ద్రాహసంతో అన్నారు. కేసీఆర్



సభలో కార్యకర్తలే ముందుండి నడపాలనీ కార్యకర్తల కాలు కడిగి నెత్తిలోపోసుకున్న తక్కువే అని అన్నారు. నిండు మనసుతో దీవించడమే టిఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ అని కాంగ్రెస్ వారిది మూటలు మాటలు మంటలు కుర్చీల కోసం వారి కొట్లాట అని అన్నారు. కాంగ్రెస్ వాళ్లకు 11 సార్లు అవకాశం ఇచ్చినా చేయలేని అభివృద్ధిని 11 సంవత్సరాలలో కెసిఆర్ అభివృద్ధి చేశాడనీ కాంగ్రెస్ పాలనలో కాలిపోయే మోటర్లు కరెంటు కటకటాలు మాత్రమే మిగిలిపోయాయని విమర్శించారు. కాంగ్రెస్ కు ఓటేస్తే కైలాసం నుండి పెద్ద పాము మింగితే కింద పడ్డట్టేనని 15 తారీకు మేనిఫెస్టో 16న జనగామ కు కేసిఆర్ వస్తున్నాడని అన్నారు. ఓట్ల కోసం ఆలోచించడం కాదు పేదల కోసం ఆలోచించే కేసీఆర్ మనస్తత్వమని అన్నారు. జనగామ గెలుపు విషయంలో డౌటే లేదు మెజార్టీ భారిగా రావాలనీ కేసీఆర్ కు ఘన స్వాగతం పలకాలనీ అన్ని వర్గాల వారిని పెద్ద ఎత్తున సమీకరణ చేయాలనీ బిఆర్ఎస్ పార్టీలో భేదాభిప్రాయాలు లేవు అందరు ఒకటే అభివృద్ధి చేసుకునేందుకు ముందుకు నడవాలనీ అన్నారు. 16 న జరిగే కెసిఆర్ సభకు జన సమీకరనలో అందరూ భాగస్వాములు కావాలనీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకునే ఎమ్మెల్యే అభ్యర్థి వచ్చాడనీ అందరికీ అందుబాటులో ఉండే టీఆర్ఎస్ నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డికి భారీ మెజారిటీ వచ్చేందుకు కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు

**మొదటి పేజీ తరువాయి...** బాషా వరంగల్ తూర్పు లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ నవంబర్ 3 న వస్తుందని, నవంబర్ 3 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నవంబర్ 13 వరకు నామినేషన్ల స్క్రూటినీ, నవంబర్ 15 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, నవంబర్ 30 న పోలింగ్, డిసెంబర్ 3 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. వరంగల్ తూర్పు నియోజక వర్గం లో రెండవ ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 2 లక్షల 46 వేల 282 మంది ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు అక్టోబర్ 30 వరకు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహణకు 230 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించకూడదని అన్నారు.

రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో సర్వేలెన్స్ బృందాలను, ప్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎంసీఎంసీ కమిటీ, ఎంసిసి, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్


బల్దియా కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ 1809 425 1980

9701999645 మొబైల్ , 7997100300 వాట్స్ అప్ నంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు.

సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించడం జరుగుతున్నదని అన్నారు.

జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని , ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు సమాచారం అందించామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాత్రికేయులు సమావేశంలో అదనపు కమిషనర్ అనిస్ ఉర్ రషీద్, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, తహసిల్దార్ ఇక్బాల్ ఎలక్షన్ సెల్ డిటి లు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**హనుమకొండ, అక్టోబర్ 11, మనం న్యూస్ :** హనుమకొండ కలెక్టర్ సిక్త పట్నాయక్ సమీకృత జిల్లా కార్యాలయాల భవనం లోని గ్రీవెన్స్ హాల్ పక్కన గల హాల్ లో (జి 36) ఏర్పాటుచేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ) ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎప్పటికపుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసీ కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు వంటివి సకాలంలో ఆమోదం మంజూరు చేయాలని అన్నారు. షాటిలైట్ ఛానెల్ లో వచ్చే వార్తలను పూర్తి స్థాయిలో రికార్డు చేయాలి అని సూచించారు.వార్తా పత్రికలు, ఈ-పేపర్లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు, ఎస్ఎంఎస్ ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసీ నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి



**వరంగల్, అక్టోబర్ 11, మనం న్యూస్ :** కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు దర్శించుకున్నారు. ఈ ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు వారికి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిఅర్ఎస్ పార్టీ విజయం సాధించాలని, సీఎం కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. బిఅర్ఎస్ జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## మహిళల జీవితానికి భరోసా కల్పించడానికి ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ



**బాలసముద్రం, అక్టోబర్ 10, మనం న్యూస్ :** నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ అను రాగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితారెడ్డి హన్మకొండ లోని స్వదార్ ఆశ్రమములో అనురాగ్ చేయూత, బాలికా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మహిళల జీవితానికి భరోసా కల్పించడానికి కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న పావని అనే అమ్మాయి కి ఉచితంగా ఉష కుట్టు మిషన్ను, సంస్థకి బియ్యం బస్తాలు, కంది పప్పు, పండ్లు డాక్టర్ అనితా రెడ్డి అందజేయడం జరిగింది. అనంతరం జెండర్ ఈక్వాలిటి బాలికల ప్రాముఖ్యత, మహిళ సాధికారత అంశాలపై అవగాహన కల్పించారు. చట్టాల పట్ల అవగాహన ఉంటేనే చట్టాలను వినియోగించుకోగలుగుతారని, ప్రశ్నించేతత్వాన్ని అలవరచు కోవాలని, తమ హక్కులను కాపాడు కోవాలని, అన్నారు. అలాగే మహిళ లు స్వయం ఉపాధి శిక్షణ లలో రాణించి ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడే స్తాయిలో ఉండాలని, జీవితం లో వచ్చిన కష్టాలను మరచిపోయి పాజిటివ్ థింకింగ్ తో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



**చిల్పూర్, అక్టోబర్ 11, మనం న్యూస్:** ఎన్నికల నియమాల పై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం కాకుండా, ఆయా నియమాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్టేషన్ఘన్పూర్ ఏసిపి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల కోడ్ అమలైన సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ బస్సులతో పాటు బస్టాండ్ ప్రాంగణంలో పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం కాకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు ఎవరు పాల్పడిన చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు అనునిత్యం ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, అనుమతి లేకుండా రాజకీయ పార్టీలు ఎలాంటి సభలు సమావేశాలు నిర్వహించరాదని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక సీఐ సట్ల రాజు, ఎస్సైలు నాగరాజు, హరికృష్ణ, బస్టాండ్ కంట్రోలర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్ధన్నపేట జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపులో వివక్ష

**-అనుకూలంగా ఉండే జర్నలిస్టులకు ఎమ్మెల్యే అరూరి అభయం**
**-అడుగులకు మడుగులొత్తే వాళ్ళే ఇళ్ళ కేటాయింపుకు అర్హులట**
**-సీనియర్ జర్నలిస్టులకు సైతం మొండిచేయి**
**-అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వర్ధన్నపేట జర్నలిస్టులు**
**-చర్చనీయాంశంగా మారిన జర్నలిస్టులకు డబుల్ ఇళ్ళ కేటాయింపు**



**వర్ధన్నపేట, అక్టోబర్ 11, మనం న్యూస్ :** వర్ధన్నపేట లో జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపులో స్థానిక శాసనసభ్యులు అరూరి రమేష్ వివక్ష చూపుతున్నారని సీనియర్ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ళుగా జర్నలిస్టులుగా పని చేస్తున్న సీనియర్ జర్నలిస్టులను సైతం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు విషయంలో పరిగణలోకి తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు. వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలోని ప్రభుత్వ భూమిలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో జర్నలిస్టుగా పని చేస్తున్న కొంతమంది ఎమ్మెల్యే అరూరి రమేష్ కు అనుకూలంగా ఉండి అడుగులకు మడుగులొత్తే వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు చేయడం జరుగుతుందని తెలుసుకున్న వివిధ పత్రికలు, ఛానల్ లో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్టులు బుధవారం రహస్య సమావేశం నిర్వహించిన ఘటన మండలంలో తీవ్ర చర్చనీయంశంగా మారింది. సీనియారిటి ప్రకారం ప్రతి జర్నలిస్టుకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జర్నలిస్టులు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అరూరి రమేష్ జర్నలిస్టులలో వివక్ష చూపడం సరైంది కాదని అన్నారు. ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాల్సిందేనని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీరాం రమేష్, ఆత్మకూరు రాధాకృష్ణ, మహ్మద్ అజీజ్, అలువాల బిక్షపతి, అయిత ప్రవీణ్ కుమార్, దొమ్మటి భాను, నాంపల్లి మల్లేశం, బుర్ర వెంకటరమణ, పవన్, కంజర్ల భాస్కర్, నరేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో 183 జిఓ అనుసరించి గిరిజనేతర అంగన్వాడీ టీచర్లని తొలగించాలి



**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 11, మనం న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో 183 జీఓ అనుసరించి గిరిజనేతర అంగన్వాడి టీచర్లను తొలగించాలని గోండ్ వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి పూనం సాయి డిమాండ్ చేశారు. బుధవారం బుధవారం స్థానిక విశ్రాంతి భవనం ఆవరణంలో మడకం రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 183 జీఓ ప్రకారంగా గిరిజనేతరులను అంగన్వాడి టీచర్లగా ఎలా నియమిస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 27/7/87 న ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలే అంగన్వాడి టీచర్లుగా ఉండాలని, 183 జీవో చెపుతుంటే కోర్ట్ ఆర్డర్లను దిక్కరించినట్టు అధికారులు వ్యవరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కొంతమంది ఆదివాసి అంగన్వాడి టీచర్లను కమ్యూనిస్టులు మధ్యపెట్టి కమ్యూనిస్టుల పబ్బం కడుపుకోవటానికి, ఆదివాసి అంగన్వాడి టీచర్లను అడ్డం పెట్టుకొని ఓటు రాజకీయం కోసం పనిచేస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలను కమ్యూనిస్టులు ఏం అభివృద్ధి చేశారని ఆయన ప్రశ్నించారు, ఆదివాసులను మోసం చేయటమే కమ్యూనిస్టు పార్టీల సిద్ధాంతమా, ఆదివాసులకు సమాధానం చెప్పాలని, లేదంటే ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీలను ఏజెన్సీ గ్రామాల్లోకి రాకుండా అడ్డుకోవాలని ఆదివాసీ సమాజానికి పిలుపునిచ్చారు, వెంకటాపురం, వాజేడు మండల కేంద్రాలలో గిరిజనేతరుల అంగన్వాడి టీచర్లను వెంటనే బదిలీ చెయ్యాలని, షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతర అంగనవాడి టీచర్లను వెంటనే తొలగించాలని, లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు, వెంకటాపురం మండల కేంద్రంలో కమ్యూనిస్టులు ఆదివాసులకు ఎంత భూములు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు, 183 జీవోను పటిష్టంగా అమలు చేసి ఆదివాసి అంగన్వాడి టీచర్లకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఎన్నికల నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలి

**-స్టేషన్ఘన్పూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మూర్తి**



**స్టేషన్ఘన్పూర్, అక్టోబర్ 11, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో జరిగే శాసనసభ ఎన్నికల తేదీలను ప్రకటించారని శాసనసభ ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులు నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్ రామ్మూర్తి తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూలు విడుదల అయ్యిందని ఎన్నికల నామినేషన్లు ఉపసంహరణ అభ్యర్థుల పూర్తి జాబితా ప్రచార సభలు సజావుగా జరగాలంటే నిలబడుతున్న అభ్యర్థులు కూడా నియమా నిబంధనలకు లోబడి పని చేయాలని ఉదయము 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ప్రచారాలు చేసుకోవచ్చని అదేవిధంగా మైక్ సౌండ్స్ కూడా అప్పటి వరకే ఉంటుందని వారు తెలిపారు. అభ్యర్థితో పాటు నలుగురు నామినేషన్ వేసేందుకు హాల్లోకి రావాలని గ్రామాలలో అభ్యర్థులుగా నిలబడుతున్న వ్యక్తుల గోడ రాతలు, పెయింటింగ్ ప్రభుత్వ స్థలాలలో ప్రచారాల్ని అధికారులు ఎప్పటికప్పుడు గమనిస్తుంటారని వాహనాలు తనిఖీ చేస్తుంటారని 50 వేలకు పైబడి ఉంటే అట్టి డబ్బులకు సంబంధించిన పత్రాలు ఉండాలని 10 లక్షల వరకు వాహనంలో డబ్బులు ఉంటే వాటి సమాచారం కూడా వాహనం తనిఖీలో భాగంగా ఇవ్వాల్సిన అవసరం ఉంటుందని వారు తెలిపారు. నియోజకవర్గంలో అధికారుల సహకారం, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఎన్నికలు సజావుగా నిలిచేందుకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉంటుందని వారు తెలిపారు. మరింత సమాచారం రానున్న రోజులలో ఎప్పటికప్పుడు పత్రికల ద్వారా తెలియజేస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



**వరంగల్ కల్చరల్, అక్టోబర్ 11, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలం లోని ఇల్లందులో ఓటు హక్కును వినియోగించుకోవాలి అ నే కార్యక్రమం పై టిఎస్ఎస్ కళాకారులు పాల్గొన్నారు. వారి ఆటపాటలతో ప్రాంత ప్రజలు అందరు కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని వివరించారు. ఓటు అనేది చాలా విలువైనదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గొలుసుల రంజిత్, ఈజ్జగిరి గణేష్, బరిగల వెంకటేశ్వర్లు, మోరే సంపత్, ఆకుల పెళ్లి కుమార్, బరిగల బాబు, కుమారస్వామి, పాల్గొన్నారు.

## జిల్లా ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ కన్వీనర్ గా కాదపాక కిరణ్



**పాలకుర్తి, అక్టోబర్ 11, మనం న్యూస్ :** జిల్లా ఎలక్ట్రిషియన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జిల్లా కన్వీనర్, సోషల్ మీడియా ఇంచార్జిగా గాదపాక కిరణ్, జిల్లా గౌరవ అధ్యక్షులుగా బైరు బాబు, అధ్యక్షులు ఎట్టబోయిన కుమార్, ఉపాధ్యక్షులు సింగ నాగరాజు పాలకుర్తి, నీరటి ప్రసాద్ బాబు స్టేషన్ ఘన్పూర్, సింగారం దర్మేందర్ కొడకండ్ల, కొల్లిపాక స్వామి నర్మట, సహాయ కార్యదర్శి ఎడ్ల వసంత్ కుమార్, నల్లెల శ్రీను, ఎండి రాజ మహ్మద్, సలహాదారులుగా గద్దల సల్మాన్, కూరపాటి శ్రీకాంత్, బత్తుల శ్రీను, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడు అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికుడు లేబర్ కార్డు తీసుకోవాలని, గతంలో ఉన్న కార్మికులు రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. కార్మికుల హక్కుల కోసం సమిష్టిగా కలిసి పనిచేయాలని వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుండి రావాల్సిన సంక్షేమ పథకాలను తేవడం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్క కార్మికుడు నియమ నిబంధనలతో ఒక ఏజెండా ప్రకారం పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు చింతల కుమార్, గూడెల్లి వివేక్, బత్తుల శీను తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన హామీని మరిచిన ఎమ్మెల్యే

### -కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట, అక్టోబర్ 11, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ఇచ్చన హామీని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మరిచాడని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో జర్నలిస్టు ల కృషి వర్ణించలేనిదని కొనియాడారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్నీ మండలాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి, శాయంపేట మండలంలో ఇవ్వకపోవడం దురదృష్టకరమని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర శాయంపేట మండలాన్ని అన్నీ రంగాలతోపాటు జర్నలిస్టులపై కూడా శీతకన్ను ప్రదర్శించడం ఎమ్మెల్యే పనితనానికి నాంది పలకడమే అని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గండ్ర సత్యనారాయణ రావు చొరవతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి గౌరవించుకుంటామని అన్నారు.

# ప్రజలతో ప్రత్యక్షంగా సంబంధాలు లేని వ్యక్తి మర్రి యాదవ రెడ్డి

**-ప్రజల మనిషి జంగాను విమర్శించే స్థాయి మర్రి కి లేదు**

**-62 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్**



**కాజీపేట, అక్టోబర్ 11, మనం న్యూస్ :** ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు లేని వ్యక్తి కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డ ని అలాంటి వ్యక్తికి మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిని విమర్శించే స్థాయి లేదని 62 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ అన్నారు. హనుమకొండ హంటర్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్ యాదవ్ మాట్లాడుతూ మర్రి యాదవరెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. మర్రి యాదవ రెడ్డి ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ తొత్తు అని, వినయ్ భాస్కర్ ఎలా చెబితే అలా మాట్లాడుతాడని అన్నారు. పేద ప్రజల గుండెల్లో నిలిచిన జంగా అన్న రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ సాదించి గెలవడం ఖాయం అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మా రాఘవరెడ్డి ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జంగా రాఘవ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరన్నారు. ఈ సమావేశం లో 63 వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ రజాలి, భాస్కర్, గోవింద్, నాగరాజు, పాల్గొన్నారు.

# బిజెపి బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరిక



**జనగామ, అక్టోబర్ 11, మనం న్యూస్ :** నియోజకవర్గం లోని బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం హైదరాబాదులో ములుగు ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ లో చేరారు. పార్టీలో చేరిన బిజెపి కిసాన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ జె వెంగల్ రావు, తొర్రూరు మున్సిపాలిటీ రెండో వార్డ్ కౌన్సిలర్ నరుకంటి గజానంద్, తొర్రూర్ మండలం అమ్మపురం ఎంపీటీసీ 2 విక్రంరెడ్డి పాలకుర్తి అడ్డూరి రవీందర్ రావు, పేటి యాదవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉల్లంగుల నర్సయ్య, బొమ్మర దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటచారి యాదవ సంఘం నాయకుడు చిన్న కుమార్ యాదవ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కు ప్రతి కాంగ్రెస్ పార్టీ ఒక సైనికుని లాగా పనిచేయాలన్నారు. అధికార పార్టీ భయభ్రాంతులకు గురి చేసినా బయపడొద్దని, మీకు అండగా మేము ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు నిరంజన్ రెడ్డి, పాలకుర్తి, తొర్రూరు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయక్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి పెద్ది కృష్ణమూర్తి సురేష్ నాయక్, సుంచు సంతోష్, నాయకులు జలగం కుమార్, బక్క పుల్లయ్య, బొమ్మగాని భాస్కర్, బైరు భార్గవ్, ఐలేష్ యాదవ్, కమ్మగాని నాగయ్య ఆదినారాయణ, జి భాస్కర్, పులి గణేష్, మేకల కుమార్, ముద్దసాని సురేష్, సోమరాజశేఖర్ తదితరులు పాల్గొనారు.

### ఎన్నికల నిర్వహణలో

# సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

**-వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా**

**-సెక్టోరల్ అధికారులతో ఎన్నికల ప్రక్రియ పై సమావేశం**



**జిడబ్ల్యుఎంసి, అక్టోబర్ 11, మనం న్యూస్ :** ఎన్నికల నిర్వహణ లో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ పరిధి కి సంబంధించి సెక్టోరల్ అధికారులతో ఎన్నికల ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదని, ఒక సెక్టోరల్ అధికారి పరిధిలో 9 పోలింగ్ కేంద్రాలు ఉండే అవకాశం ఉందని, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పిడబ్ల్యుడి ఓటర్లకు ర్యాంపుల ఏర్పాటు, నీటి వసతి, ఫర్నిచర్, విద్యుత్, ఫ్యాన్లు, పోలింగ్ కేంద్రంలో ఏవైనా మరమ్మత్తులు ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేసి అన్ని వసతులను పరిశీలించి సంబంధిత ఫార్మాట్లో వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు జరిగే వారం ముందు నుండి సెక్టోరల్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ సిబ్బందిని తీసుకువెళ్లి తిరిగి తీసుకురావడం, ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం, పోలింగ్ కేంద్రాలలో నెలకొన్న సమస్యలపై ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడం, రిజర్వు ఈవిఎం అందుబాటులో ఉంచుకోవడం, ఎన్నికల రోజున కేటాయించిన రూట్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తహసిల్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి పోలింగ్ కేంద్రంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ సమావేశం లో ఏసిపి బోనాల కిషన్, తహశీల్దార్ లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు సిఐలు వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో 254 వ రోజు అన్నదానం

**వరంగల్ టౌన్, అక్టోబర్ 11, మనం న్యూస్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యం లో వరంగల్ కు చెందిన సిద్దని రవి పద్మ దంపతుల కుమారుడు సిద్దని రాకేష్ పుట్టినరోజు సందర్భంగా సిద్దని రవి పద్మ దంపతుల సహకారంతో వరంగల్ ఆటోనగర్ లో ఉన్న లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్లో ఉన్న చిన్నారులకు 254 వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమా ర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలా కర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, రాజు, సాయి, వంశీ, పల్లవి, శైలేజ, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, జ్యోతి, భావన , సృజన, బిటుకూరి యాకయ్య, ముత్యాల లక్ష్మణ్, పాలకుర్తి విష్ణు, ఎస్కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), ఊరటి రవికుమార్, యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకోవాలి

**చిల్పూర్, అక్టోబర్ 11, మనం న్యూస్:** ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పిలుపునిచ్చారు. మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో ఓటు హక్కు అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పౌర సమాచార శాఖ అధికారుల ఆదేశానుసారంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో నిర్వహించే ఓటు హక్కు అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం చిన్న పెండ్యాల గ్రామంలో నిర్వహించడం జరిగిందని




తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తెలిపారు. అందులో భాగంగానే గ్రామ ప్రజలను ఏకం చేసి గ్రామ నడిబొడ్డున ఆటపాటలతో నే కాకుండా ప్రసంగాలతో ఓటు హక్కు పై ప్రజలను చైతన్యం చేశారు. ఓటు హక్కును దుర్వినియోగం చేయకుండా ప్రజాస్వామ్య బద్ధంగా సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రాధాన్యత వివరించడమే కాకుండా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో పినమల్ల గద్దర్ సాంబయ్య, గడుపే బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బొమ్మెర రవి, భామండ్ల పెల్లి చిరంజీవి, ముక్కెర సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యశాఖ కార్మికుల ఆందోళన

**శాయంపేట, అక్టోబర్ 11, మనం న్యూస్ :** మండలంలోని పెద్దకోడపాక మత్స్యకార సొసైటీ కార్మికులలో మళ్లీ ఆందోళన మొదలైంది. 13 గ్రామాల మత్స్యకారులు ప్రాజెక్టు చెరువులో కాంట్రాక్ట్ సిస్టం బంద్ అయినప్పటి నుండి ఏడు సంవత్సరాలుగా చేపలు పట్టుకుంటూ జీవనం కొనసాగిస్తుండగా నూతనంగా ఎంపికైన మత్స్యకార సొసైటీ చైర్మన్ గండి రాజమౌళి చలివాగు ప్రాజెక్టు చెరువును కట్టు విధించాలంటూ చాపలు పట్టకూడదంటూ చాపలు పట్టినచో లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందంటూ మత్స్యకారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు అంటూ మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం రోజున చాపలు పట్టుకుంటూ జీవనం కొనసాగించే 300 మంది మత్స్యకారులు చలి వాగు బ్రిడ్జి వద్ద సమావేశం ఏర్పాటు



చేసుకున్నారు. ఈ సమావేశంలో మత్స్యకారులు కుల పెద్ద మనుషులు మాట్లాడుతూ మత్స్యకారుని వృత్తి చాపలు పట్టుకుంటూ జీవనం కొనసాగించడమే తప్ప వేరే పని లేదని చెరువుకు కట్టు విధిస్తారని ఇప్పుడున్న పాలకవర్గం హెచ్చరికలు జారీ చేయడంతో మా యొక్క కుటుంబాలు రోడ్డున పడతాయని చావులే తప్ప మాకు దిక్కు లేదంటూ మత్స్యకారులందరం దిగులు చెందుతున్నాం అంటున్నారు. ప్రభుత్వమే ఎవరి కుల వృత్తి వారు చేసుకుంటూ బ్రతకాలి అంటున్నప్పుడు, కొత్తగా ఎంపికైన చైర్మన్ ప్రాజెక్టు చెరువులో పడవలు దింపి వలలను తీసేస్తానని బెదిరిస్తున్నాడు. ఉన్నత అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని మా పొట్ట కొట్టకూడదని మత్స్యకారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇట్టి విషయంపై ఇప్పుడున్న పాలకవర్గం మత్స్య కార్మికుల పట్ల సానుకూల దృక్పథంతో స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని చైర్మన్ ని వేడుకుంటున్నారు. ఈ సమావేశంలో కుల పెద్ద మనుషులు మోరే రాజయ్య అల్లం కుమార్ స్వామి, కుక్కల సుధాకర్, మత్స్యకార సొసైటీ డైరెక్టర్ పల్లె బోయిన భాస్కర్, కర్ణాకర్, మహేందర్, కుమారస్వామి, పైడి గోపరబోయిన మల్లేష్, సభ్యులు ప్రసాద్, సంతోష్, రవీందర్, రాజేందర్, సదయ్య, స్వామి, మల్లేశం, కుమారు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోమల్లలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**రఘునాథపల్లి, అక్టోబర్ 11, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని రఘునాథపల్లి మండల కేంద్రం పరిధిలోని కోమల్ల గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, గోవర్ధనగిరి, మండల గూడెం, లక్ష్మీ తండా గ్రామంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు చేరవేస్తూ గ్రామ ప్రజలకు, మహిళలకు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునివ్వడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి నరేందర్, బ్లాక్ అధ్యక్షుడు గాదె రమేష్ కోళ్ళ రవి గౌడ్, జనగామ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు రఘునాథపల్లి ఇంచార్జ్ లోకుంట్ల ప్రవీణ్, జనగామ జిల్లా



మహిళ ఉపాధ్యక్షులు విజయ మేరీ, ఘన్పూర్ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు నీలం యువరాజ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లూరి పృద్వి, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, షబ్బీర్ మియా, గుగులోతు కొమురెల్లి, అంజిరెడ్డి, కావటి భాస్కర్, రాజ్ కుమార్, రఘునాథపల్లి మండల మహిళా అధ్యక్షులు ఎంపీటీసీ ఉషా రవి, కముసని మధుసదన రెడ్డి, తోటకూర రమేశ్, గోపాల్ బాబు, బొల్లాపల్లి కుమార్ కండ్లకొల కిషన్, రమేశ్, హరీష్, టోనీ, గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లాపల్లి కుమారస్వామి, కుంట కొమురయ్య, బద్రు నాయక్, రాజశేఖర్ రమేశ్ వెంకట స్వామి, కొన్నే మల్లయ్య, సిధయ్, పలువురు వార్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీలు యూత్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే నరేందర్‌ని మర్యాదక పూర్వకంగా కలిసిన పాలకమండలి చైర్మన్ నూకల రాణి



వరంగల్ టౌన్, అక్టోబర్ 11, మనం న్యూస్ : వెంకట్రమ థియేటర్ వద్ద గల కనకదుర్గ దేవాలయం యొక్క పాలకమండలి చైర్మన్ నూకల రాణి ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు చింతాకుల అనిల్, సోమిశెట్టి ప్రవీణ్, బోగి సువర్ణ సురేష్, చింతాకుల సునీల్, దేవాలయం డైరెక్టర్లు గద్దల వేలాద్రి, ఐలోని రాజు, చింతకింది రాజు, తోట సంపూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నన్నపనేని



**వరంగల్ టౌన్, అక్టోబర్ 11, మనం న్యూస్ :** ఎల్‌బి నగర్ కు చెందిన గోరంట్ల శ్రీనివాస్ సంవత్సరికమునకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరైనారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ పూర్వాన్, ముఖ్య నాయకులు ఉన్నారు.

## మన ముందుకు వచ్చింది మన బతుకమ్మ



**చెన్నారావుపేట, అక్టోబర్ 11, మనం న్యూస్ :** ఊరువాడ ఒక్కచోట చేరి ఆడబిడ్డలు ఆనందంగా రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ స్వాగతం పలకగా మన ముందుకు వచ్చింది మన బతుకమ్మ..! మహిళలు తమ కష్ట సుఖాలను పాటల ద్వారా చెప్పుతూ స్వాగతం పలకగా మన ముందుకు వచ్చింది మన బతుకమ్మ మాయమ్మ నువ్వమ్మ మమ్మేలు మాయమ్మ అంటూ వేడుకొనగా మన ముందుకు వచ్చింది మన బతుకమ్మ..! బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ మహిళలు గాజుల సవ్వడితో స్వాగతం పలకగా మన ముందుకు వచ్చింది మన బతుకమ్మ..! తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన మన 'బతుకమ్మ' పండుగను తెలంగాణ ఆడబిడ్డలు అందరూ ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ ఎంగిలి పులా బతుకమ్మ శుభాకాంక్షలు.

మంజుల పత్తిపాటి కవయిత్రి
9347042218

## పోలీస్ చెక్‌పోస్ట్ వాహనాల తనిఖీలలో కెయుసి పోలీసులు

**వరంగల్, అక్టోబర్ 11, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ వారి ఆదేశాల తో కెయుసి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసారు. కరీంనగర్ – వరంగల్ ప్రధాన రహదారి ఎర్రగట్టు గుట్ట క్రాస్ రోడ్ లో సిఐ అభయ, ఎస్ఐ సురేష్, ఎస్ఐ అనిల్, పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టినారు.